RNI-TELTEL/2017/72695

శుభ
# తెలంగాణ

25 జూలై 2023

మంగళవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 6, సంచిక :140

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఈ నెల 29న హైదరాబాద్‌కు అమిత్ షా



హైదరాబాద్(శుభ తెలంగాణ):కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 29న హైదరాబాద్ రానున్నారు. పార్టీలోని వివిధ విభాగాల నేతలతో ఆయన సమావేశం కానున్నారు. సంస్థాగత అం శాలపై సమీక్షిం చనున్నారు. కిషన్ రెడ్డి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అమిత్ షా మొదటిసారి తెలంగాణకు వస్తున్నారు. ఈ ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు

వివరాలు 2లో..

# ప్రభుత్వ ఉద్యోగాల్లో వీఆర్‌ఏల విలీనం

- వీఆర్‌ఏలకు పే స్కేల్ అందిస్తూ.. వివిధ ప్రభుత్వ శాఖల్లో విలీనం చేయాలని జీవో
- జీవో కాపీని వీఆర్‌ఏ జేఏసీ నేతలకు అందించిన కేసీఆర్
- రెవెన్యూ శాఖలో 20 వేల మందికి పైగా వీఆర్‌ఏలు

హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీఆర్‌ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జీవో కాపీని ముఖ్యమంత్రి కేసీఆర్ వీఆర్ఏ జేఏసీ నేతలకు అందించారు. వీఆర్‌ఏలకు పే స్కేల్ అందిస్తూ.. వీరిని వివిధ ప్రభుత్వ శాఖల్లో విలీనం చేయాలని జీవో జారీ చేసింది. తద్వారా వీఆర్‌ఏ వ్యవస్థను రద్దు చేసి, వీఆర్‌ఏలుగా పని చేస్తున్న వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నారు. రెవెన్యూ శాఖలో 20వేల మందికి పైగా ఉన్న వీఆర్‌ఏలను సూపర్ న్యూమరరీ పోస్టుల్లో క్రమబద్ధీకరించనున్నారు. రాష్ట్రంలో వీఆర్‌ఏల క్రమబద్ధీకరణ, సర్దుబాటు, స్థిరీకరణ అంశాలపై ఆదివారం సచివాలయంలో కేసీఆర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలోనే వీఆర్‌ఏ వ్యవస్థను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.





## రేపు జరగనున్న బీజేపీ ధర్నా వాయిదా

హైదరాబాద్(శుభ తెలంగాణ): డబుల్ బెడ్ రూం ఇండ్ల సమస్యలపై ఇందిరా పార్క్ దగ్గర జులై 25న జరగనున్న మహాధర్నాను వాయిదా వేసింది బీజేపీ. హైదరాబాద్ లో భారీ వర్షాలు కురుస్తుండడం, అవసరమైతే తప్ప పబ్లిక్ బయటకు రావొద్దని బల్దియా సూచించడంతో.. ముందు జాగ్రత్తగా ధర్నాను వాయిదా వేసుకుంది బీజేపీ. ధర్నాకు పోలీసులు అనుమతి ఇవ్వలేదంటూ ఇవాళ హైకోర్టును ఆశ్రయించారు బీజేపీ నేతలు. లంచ్ మోషన్ పిటిషన్ పై కోర్టు విచారణ చేపట్టింది. ధర్నాకు ఎందుకు పర్మీషన్ ఇవ్వడం లేదని పోలీసులను ప్రశ్నించింది కోర్టు. ఇతర పార్టీలకు పర్మీషన్ ఇచ్చి బీజేపీకి ఎందుకు ఇవ్వలేదని నిలదీసింది. సచివాలయ ముట్టడించే అవకాశం ఉన్నందున సభకు పర్మీషన్ ఇవ్వలేదని ప్రభుత్వ తరపు న్యాయవాది వాదించారు. ఇతర పార్టీలు ధర్నా చేస్తున్నప్పుడు లా అండర్ ఆర్డర్ సమస్య రాలేదా అని

వివరాలు 2లో..

# తెలంగాణకు రెడ్ అలర్ట్..

### మూడు రోజుల పాటు అత్యంత భారీ వర్షాలు..!

- వచ్చే మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ
- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వెల్లడి
- గంటకు 40 - 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని ప్రకటన

భారీ వర్షం.. కుతుబ్ షాహీపై పడిన పిడుగు..

### బీటలు వారిన మినార్

- నగరంలో పలుచోట్ల రోడ్లపై నిలిచిన నీరు
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్
- సరూర్ నగర్, మలక్ పేటలలో 5 సెంటీమీటర్ల వర్షం

వివరాలు 2లో..



హైదరాబాద్(శుభ తెలంగాణ): :తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రాజెక్టులకు వరద పోటెత్తుతోంది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ తెలంగాణలో రెడ్ అలర్ట్ ప్రకటించింది. వచ్చే మూడు రోజుల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ.. తాజాగా రెడ్ అలర్ట్ ప్రకటించింది. 25, 26, 27 తేదీల్లో రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

అటు ఏపీలోనూ వర్షాలు పడే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. తూర్పు, పశ్చిమ, కృష్ణా, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాలకు భారీ వర్ష సూచనలున్నట్లు తెలిపారు.




## అమిత్ షాతో బండి సంజయ్ భేటీ..

### పార్టీ పదవి నుంచి దిగిపోయిన తర్వాత తొలిసారి!

- పార్లమెంటులో కేంద్ర మంత్రి కార్యాలయంలో భేటీ
- తెలంగాణ రాజకీయాలపై చర్చించుకున్న నేతలు
- తనను సంజయ్ కలిసిన విషయాన్ని ట్వీట్ చేసిన అమిత్ షా

వివరాలు 2లో..



## హరీశ్ రావు! మునుగోడులో మేం లేకుండానే గెలిచారా?



- కమ్యూనిస్టులకు కార్యకర్తలు లేరన్న మంత్రి హరీశ్ రావు
- తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన కూనంనేని సాంబశివరావు
- గుండెపై చేయి వేసుకొని హరీశ్ రావు ఆ వ్యాఖ్యలు చెప్పాలని నిలదీత

వివరాలు 2లో..

## జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వేకు సుప్రీం బ్రేకులు!

- మసీదు ఆవరణలో సర్వేకు వారణాసి జిల్లా కోర్టు ఇటీవల ఉత్తర్వులు
- ఈ రోజు సర్వే ప్రారంభించిన భారత పురావస్తు అధికారులు
- దీన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన మసీదు కమిటీ
- జులై 26 సాయంత్రం దాకా ఎలాంటి సర్వే చేపట్టరాదన్న సీజేఐ బెంచ్

వివరాలు 2లో..



## కెనడాలో దారుణం...

గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో భారతీయ విద్యార్థి మృతి



- ఒంటారియో ప్రావిన్స్ లో ఘటన
- మిస్సిసాగా ప్రాంతంలో చివరి సంవత్సరం విద్యాభ్యాసం చేస్తున్న గుర్విందర్
- పిజ్జా డెలివరీ బాయ్ గా పార్ట్ టైమ్ ఉద్యోగం
- పిజ్జా ఆర్డర్ చేసి, గుర్విందర్ పై దాడి చేసి వాహనం ఎత్తుకెళ్లిన దుండగులు
- చికిత్స పొందుతూ గుర్విందర్ కన్నుమూత

వివరాలు 2లో..

# ఏరు దాటాక తెప్ప తగలేయడం మామా, అల్లుళ్లకు అలవాటే



కమ్యూనిస్టులకు కార్యకర్తలు కూడా లేరన్న హరీశ్

మునుగోడులో కమ్యూనిస్టుల మద్దతుతో గెలిచి ఇప్పుడు ఇలా మాట్లాడుతున్నారంటూ రేవంత్ మండిపాటు

ఈ ఊసరవెల్లుల గురించి కమ్యూనిస్టు సోదరులు త్వరగా అర్థం చేసుకోవాలని వ్యాఖ్య

హైదరాబాద్(శుభ తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్ రావులపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మునుగోడులో కమ్యూనిస్టుల మద్దతుతో గెలిచి... ఇప్పుడు ఎర్రజెండా మోసేటోడే లేరని మాట్లాడుతున్నారని విమర్శించారు. 'ఏరు దాటాక తెప్ప తగలేయడం మామా, అల్లుళ్లకు అలవాటేనని మరోసారి రుజువు చేశారు హరీశ్ గారూ' అని ట్వీట్ చేశారు. ఈ ఊసరవెల్లుల గురించి కమ్యూనిస్టు సోదరులు ఎంత త్వరగా అర్థం చేసుకుంటే వారికి, సమాజానికి అంత మంచిదని చెప్పారు. కమ్యూనిస్టులకు కార్యకర్తలు కూడా లేరని... సీపీఐ, సీపీఎం ఉచ్చులో పడొద్దని ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ హరీశ్ అన్నారు. ఈ వ్యాఖ్యలపై రేవంత్ విమర్శలు గుప్పించారు.

# జులై 30న పీఎస్ఎల్వీ సి-56 రాకెట్ ప్రయోగం

- మరో వాణిజ్యపరమైన ప్రయోగం చేపడుతున్న ఇస్రో
- సింగపూర్ కు చెందిన పలు ఉపగ్రహాలను మోసుకెళ్లనున్న పీఎస్ఎల్వీ-సి56
- షెడ్యూల్ రూపొందించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ

వివరాలు 2లో..



# భారీ వర్షం.. కుతుబ్ షాహీపై పడిన పిడుగు..

# బీటలు వారిన మినార్

**హైదరాబాద్ :** హైదరాబాద్ లో భారీ వర్షం కురుస్తోంది. ఉరుములు, మెరుపులతో నగరవాసులను జడివాన వణికించింది. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధికారులు, డీఆర్ఎఫ్ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని మేయర్ విజయలక్ష్మి జోనల్ కమిషనర్లకు సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. నగరంలో పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచింది. కాసేపు వర్షం నిలిచినా ప్రయాణికులు తమ తమ గమ్యస్థానాలకు చేరేందుకు రోడ్లపైకి వచ్చారు. వర్షం నిలిచాక ఒకేసారి అందరు రావడం, అదే సమయంలో రోడ్లపై నీరు నిలిచి ఉండటంతో నగరంలోని పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైటెక్ సిటీ - జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వరకు వాహనాలు నిలిచాయి. చార్మినార్ వద్ద భారీగా ట్రాఫిక్ నిలిచింది. మూసారాంబాగ్ బ్రిడ్జిపైకి భారీగా వరద నీరు వచ్చింది. దీంతో గోల్నాక బ్రిడ్జి పై నుండి వెళ్లాలని వాహనదారులకు సూచిస్తున్నారు. ఉప్పల్, ఖైరతాబాద్, కూకట్ పల్లి, బాలానగర్, ప్రకాశ్ నగర్, ట్యాంక్ బండ్, ఐకియా సహా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. లంగర్ హౌస్ లో పిడుగు పడింది. కుతుబ్ షాహీ మసీద్ పై పిడుగు పడటంతో మినార్ బీటలు వారింది. సంఘటనా స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. సరూర్ నగర్, దిల్ సుఖ్ నగర్, మలక్ పేట తదితర ప్రాంతాల్లో 5 సెంటీమీటర్లు, రాజేంద్ర నగర్, అంబర్ పేటలలో 4 సెంటీమీటర్లు, గోషా మహల్ లో 3.8 సెంటీమీటర్ల వర్షం కురిసింది. గ్రేటర్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది.

# తెలంగాణ బరిలో జనసేన నిలిచేనా?

**తెలంగాణ బరిలో జనసేన నిలిచేనా?**
**ఏపీ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్? తలమునకలు**
**అక్కడి అధికార పార్టీ నేతలతో కౌంటర్ ఎటాక్స్**
**తెలంగాణలో బీజేపీతో సీట్ల సర్దుబాటు సాధ్యమా?**
**గతంలో 30 సీట్లలో పోటీ చేస్తామన్న జనసేనాని**
**రాష్ట్రంలో అన్ని సీట్లను బీజేపీ వదులుకుంటదా?**
**గందరగోళంలో గ్లాస్ పార్టీ కార్యకర్తలు**



**హైదరాబాద్ :** ఏపీ, తెలంగాణలో అభ్యర్థులను బరిలోకి దింపనున్నట్టు ప్రకటించిన జనసేనాని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్? పాలిటిక్స్ కే పరిమితమం అవుతుండటం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ 30 మంది అభ్యర్థులను బరిలోకి దింపుతామని పవన్ గతంలో ప్రకటించారు. తన ప్రచార రథం వారాహికి కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేయించారు. ఆ తర్వాత వాహనం రంగులో స్వల్ప మార్పులు చేసుకొని ఏపీలోకి ఎంట్రీ ఇచ్చిన జనసేనాని విజయవాడ కనకదుర్గ గుడిలో మరోమారు వాహనానికి పూజలు చేయించారు. ఆ తర్వాత అక్కడి పాలిటిక్స్ లో బిజీ అయిపోయారు. ఏపీలో కొనసాగుతున్న గ్రామ వాలంటీర్ల వ్యవస్థపై ఇటీవల కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచారు. ఆ తర్వాత అక్కడి ముఖ్యమంత్రికి, మంత్రులకు కౌంటర్లు ఇస్తున్నారు. ఇటీవల శ్రీకాళహస్తికి చెందిన జనసేన నాయకుడిపై సీఐ దురుసుగా ప్రవర్తించారని ఆరోపిస్తూ భారీ ర్యాలీగా వెళ్లి తిరుపతి ఎస్పీకి వినతిపత్రం సమర్పించారు. ఆ తర్వాత ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్లి ఎన్డీఏ పక్షాల మీటింగ్ కు హాజరయ్యారు.

**30 స్థానాల్లో పోటీ నిజమేనా..?**

4 నెలల క్రితం మీరు కోరుకుంటే వచ్చే ఎన్నికలలో తెలంగాణలో 30 అసెంబ్లీ సెగ్మెంట్లలో పోటీ చేస్తామని పవన్ ప్రకటించారు. పార్లమెంటు స్థానాల్లోనూ బరిలోకి దిగుతామని చెప్పారు. తన ప్రచార రథం వారాహి వాహనానికి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించిన సమయంలో అక్కడ నిర్వహించిన సభలో పవన్ కళ్యాణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అదంతా నిజమే అని భావించిన జనసేన నేతలు రెట్టించిన ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారు. ఎన్నిపార్లమెంటు స్థానాల్లో పోటీ చేస్తామనేది వెల్లడించలేదు.

**బీజేపీతో కలిసి బరిలోకి దిగుతుందా..?**

ప్రస్తుతం ఎన్డీఏ భాగస్వామ్య పక్షంగా జనసేన కొనసాగుతున్నది. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఎన్డీఏ పక్షాల మీటింగ్ కు ఆ పార్టీ చీఫ్ పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు.

ఎన్డీఏ భాగస్వామ్య పక్షంగా ఉన్న జనసేన పొత్తు తెలంగాణలో కొనసాగితే ఏకంగా 30 స్థానాలను బీజేపీ వదులుకుంటుందా..? అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం తెలంగాణలో బీఆర్ఎస్ తో నువ్వానేనా... అన్నట్టుగా బీజేపీ జర్నీ సాగుతున్నది. ఇప్పటికే ఏ సెగ్మెంట్ లో ఎవరిని బరిలోకి దించాలనేదానిపై కమలం పార్టీకి కొంత క్లారిటీ కూడా వచ్చినట్టు తెలుస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో గ్లాస్ పార్టీ ఎంట్రీ తర్వాత పరిణామాలు ఎలా ఉండబోతున్నాయనేది హాట్ టాపిక్ గా మారింది. 30 సీట్లను ఎలా సర్దుబాటు చేస్తుందనే చర్చనడుస్తోంది. ఇప్పటి దాకా జనసేనానికి జై కొట్టిన అభిమానులు, పార్టీ కార్యకర్తల రాజకీయ భవిష్యత్ ఏమిటన్నది అంతు చిక్కడం లేదు.

# ఎన్నికలకు రెడీ అవుతున్న బీజేపీ.. ఓవైపు ప్రజా కార్యాచరణ, మరోవైపు.. టికెట్లపై కసరత్తు

**ఎన్నికలకు రెడీ అవుతున్న బీజేపీ**
**ఓవైపు ప్రజా కార్యాచరణ, మరోవైపు.. టికెట్లపై కసరత్తు**
**గెలుపు గుర్రాల లిస్ట్ రెడీ చేస్తోన్న బీజేపీ**
**ముందుగానే టికెట్లు ప్రకటిస్తే బెటర్ అంటున్న ఆశావాహులు**
**వచ్చే నెల రెండో వారంలో 119 నియోజకవర్గాలకు ఎమ్మెల్యేల ప్రకటన**
**వారంపాటు నియోజకవర్గాల్లోనే మకాం**



తెలంగాణ రాష్ట్రంలో ఎలక్షన్స్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ అన్ని పార్టీలు అలర్ట్ అవుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ బీజేపీ పార్టీ ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలని వ్యూహ రచన చేస్తోంది. దీనిపై పార్టీలో పెద్ద కసరత్తే జరుగుతోంది. టికెట్లు ఆశించే నాయకులు కూడా ముందుగానే తమ పేర్లను ప్రకటించాలని కోరుతున్నారు. ముందుగానే టికెట్లు కేటాయిస్తే బెటర్ అని ఆశావాహులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే అధిష్టానం గెలుపు గుర్రాల లిస్ట్ ను రెడీ చేస్తోంది. అతి త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలోని119 నియోజకవర్గాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించనుంది బీజేపీ అధిష్టానం. ఇప్పటికే రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం క్రియేట్ చేస్తోంది. మిగతా రాజకీయ పార్టీల కంటే ముందుగానే రెడీ అవుతోంది. ఎప్పటి నుంచో బీజేపీ జాతీయ నాయకులు, కేంద్రమంత్రులు తెలంగాణ రాష్ట్రానికి వస్తున్నారు. ఓవైపు ఎన్నికల హడావుడిని క్రియేట్ చేస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందనే సంకేతాలను పంపిస్తున్నారు. అయితే.. ఈ మధ్య రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో పాటు.. పార్టీలో నెలకొన్న అనిశ్చితి.. నాయకుల మధ్య విబేధాలు కొంత పార్టీని ఇబ్బంది పెట్టాయి. అంతేకాదు.. పార్టీ క్యాడర్ లో జోష్ ను తగ్గించింది.

ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్దీ బీజేపీ అధినాయకత్వం తెలంగాణపై చాలా సీరియస్ గా ఫోకస్ పెట్టింది. 119 నియోజకవర్గాల్లోనూ అమిత్ షా టీమ్ ఇప్పటికే పర్యటించినట్లు తెలుస్తోంది. దాదాపు మూడుసార్లు సర్వేలు చేయించారని చెబుతున్నారు. ఆ రిపోర్టులు కూడా బీజేపీ అధిష్టానం వద్దకు వెళ్లాయంటున్నారు. రాష్ట్ర ప్రజలు బీజేపీ గురించి ఏమనుకుంటున్నారు. ఓటరు నాడి విశ్లేషణ ఎలా ఉంది. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనపై ప్రజలు ఏముకుంటున్నారు. పథకాలు అందుతున్నాయా..? లేదా... ప్రభుత్వ తీరుపై ప్రజల ఓపీనియన్ కు సంబంధించిన సర్వే రిపోర్టులు బీజేపీ అధిష్టానం వద్దకు చేరాయి. ఈ రిపోర్టు ఆధారంగా కూడా అభ్యర్థులను ఖరారు చేసే అవకాశం ఉందంటున్నారు. ఆగష్టు 2వారంలో బీజేపీ జాతీయ నాయకులు, కేంద్రమంత్రులు తెలంగాణ రాష్ట్రానికి రానున్నారు. దాదాపు వారం పాటు నియోజకవర్గాల్లోనే మకాం వేయనున్నారు. 119 నియోజకవర్గాల్లో జాతీయ నాయకులు సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. వారంతా పార్టీ బలోపేతం కోసం కృషి చేయనున్నారు. పార్టీ ఏ నియోజకవర్గంలో వీక్ ఉంది..? బలోపేతం కావాలంటే ఏం చేయాలి...? వంటి సలహాలు, సూచనలు లోకల్ లీడర్లు, టికెట్లు ఆశించే వారికి చెప్పనున్నారు. ఇదే రిపోర్టులను అధిష్టానానికి కూడా పంపించనున్నారు. మరోవైపు.. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో టికెట్లు ఆశిస్తున్న వారు చాలా చురుగ్గా ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతున్నారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలతో తరచూ భేటీ అవుతున్నారు. పార్టీ బలోపేతం కోసం చేయాల్సిన కార్యాచరణపై సీరియస్ గా ఫోకస్ పెడుతున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు.. ఇతర పార్టీల నుంచి వచ్చిన సీనియర్ నాయకులకు ముందుగానే టికెట్లు కేటాయించాలనే డిమాండ్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. అయితే.. బీజేపీలో మాత్రం అంత ఈజీగా టికెట్లు ఖరారు చేయరు. గెలుపు గుర్రాలకే టికెట్లు ఖరారు చేసే అవకాశం ఉంది.

## జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వేకు సుప్రీం బ్రేకులు!

వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలో ఉన్న జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు వెలువరించింది. శివలింగం ఉన్నట్లుగా భావిస్తున్న 'వజుఖానా' మినహా మసీదు ఆవరణ మొత్తం సైంటిఫిక్ సర్వే చేయాలంటూ వారణాసి జిల్లా కోర్టు ఇచ్చిన ఆదేశాలపై రెండు రోజులపాటు స్టే విధించింది. జులై 26 సాయంత్రం 5 గంటల వరకు మసీదు ప్రాంగణంలో ఎలాంటి సర్వే చేపట్టరాదని స్పష్టం చేసింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో సర్వే చేపట్టేందుకు భారత పురావస్తు విభాగ అధికారుల బృందం సోమవారం చేరుకుంది. సర్వే ప్రారంభించింది. ఇదే సమయంలో దీన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును మసీదు కమిటీ ఆశ్రయించింది. వారణాసి కోర్టు ఇచ్చిన సర్వే ఆదేశాలపై స్టే విధించాలని కోరింది. ఈ పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం నేడు అత్యవసర విచారణ చేపట్టింది. సర్వే సమయంలో మసీదు ప్రాంగణంలో
పురావస్తు అధికారులు తవ్వకాలు చేపడతారా? అని కేంద్రాన్ని సుప్రీం ప్రశ్నించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా స్పందిస్తూ.. "ఒక్క ఇటుకనూ తొలగించట్లేదు. అలాంటి ప్రణాళిక కూడా లేదు. ప్రస్తుతానికి కేవలం కొలతలు, ఫొటోగ్రఫీ, రాడార్ ప్రక్రియ మాత్రమే కొనసాగుతోంది. ఇది మసీదు నిర్మాణాలపై ఎలాంటి ప్రభావం చూపించదు" అని కోర్టుకు తెలిపారు. మసీదు ప్రాంగణంలో నిర్మాణాల తొలగింపు లేదా తవ్వకాలు చేపట్టట్లేదని వివరించారు. దీంతో వారణాసి కోర్టు ఆదేశాలపై సుప్రీం స్టే విధించింది. వారణాసి కోర్టు ఆదేశాలపై అలహాబాద్ హైకోర్టుకు వెళ్లేందుకు మసీదు కమిటీకి అనుమతినిచ్చింది.

## కెనడాలో దారుణం...

కెనడాలో దారు ణం చోటుచేసు కుంది. ఓవైపు చదువుకుంటూనే, మరోవైపు పార్ట్ టైమ్ ఉద్యోగం చేస్తున్న ఓ భారతీయ విద్యార్థి గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో మృతి చెందాడు. ఒంటారియో ప్రావిన్స్ లో ఈ ఘటన జరిగింది. 24 ఏళ్ల గుర్విందర్ నాథ్ కెనడాలోని మిస్సిసాగాలో విద్యాభ్యాసం చేస్తున్నాడు. పార్ట్ టైమ్ గా పిజ్జా డెలివరీ బాయ్ గానూ పనిచేస్తున్నాడు. చివరి సెమిస్టర్ కు సిద్ధమవుతున్న గుర్విందర్... చదువు పూర్తికాగానే సొంతంగా పిజ్జా షాప్ ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఇటీవల ఓ పిజ్జా ఆర్డర్ డెలివరీ ఇచ్చేందుకు వెళ్లిన గుర్విందర్ పై కొందరు వ్యక్తులు తీవ్రంగా దాడి చేసి అతడి వాహనాన్ని ఎత్తుకెళ్లారు. స్థానిక ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఈ నెల 14న కన్నుమూశాడు. దాడిలో గుర్విందర్ తల, ఇతర శరీర భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయి.కాగా, గుర్విందర్ నుంచి వాహనాన్ని ఎత్తుకెళ్లాలన్న పక్కా ప్లాన్ తోనే దుండగులు పిజ్జా ఆర్డర్ చేసినట్టు పోలీసులు విచారణలో గుర్తించారు. కాగా, దుండగులు దాడి జరిగిన ప్రదేశానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గుర్విందర్ వాహనాన్ని వదిలేశారు. త్వరలోనే దాడికి పాల్పడిన వ్యక్తులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. గుర్విందర్ మృతదేహాన్ని ఈ నెల 27న భారత్ తరలించనున్నారు. గుర్విందర్ నాథ్ మరణించిన నేపథ్యంలో అతడి కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది.

## జులై 30న పీఎస్ఎల్వీ సి-56 రాకెట్ ప్రయోగం

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో మరో వాణిజ్యపరమైన రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. పీఎస్ఎల్వీ సి-56 రాకెట్ ప్రయోగానికి శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ లో సన్నాహాలు జరుగుతున్నాయి. జులై 30న ఉదయం 6.30 గంటలకు ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లేలా షెడ్యూల్ రూపొందించారు. శ్రీహరికోటలోని మొదటి లాంచ్ పాడ్ ఈ రాకెట్ ప్రయోగానికి వేదికగా నిలవనుంది. పీఎస్ఎల్వీ సి-56 రాకెట్ ద్వారా ప్రధానంగా సింగపూర్ డీఎస్ టీఏ-ఎస్టీ ఇంజినీరింగ్ సంస్థకు చెందిన డీఎస్-ఎస్ఏఆర్ ఉపగ్రహాన్ని రోదసిలోకి మోసుకెళ్లనుంది. దాంతోపాటే సింగపూర్ నాన్యాంగ్ టెక్నాలాజికల్ యూనివర్సిటీకి చెందిన వెలాక్స్-ఏఎం, ఆర్కేడ్, స్కూబ్-2 ఉపగ్రహాలను... సింగపూర్ న్యూస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన న్యూలియాన్, సింగపూర్ నేషనల్ యూనివర్సిటీకి చెందిన గెలాసియా-2, ఏలియనా ప్రైవేట్ లిమిటెడ్ సింగపూర్ కు చెందిన ఓఆర్ బి-12 ఉపగ్రహాలను కూడా పీఎస్ఎల్వీ సి-56 రాకెట్ నిర్దేశిత కక్ష్యల్లో ప్రవేశపెట్టనుంది. కాగా, ఈ రాకెట్ ప్రయోగాన్ని ప్రజలు వీక్షించవచ్చని, ఆసక్తి గలవారు తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఇస్రో సూచించింది. ఇవాళ సాయంత్రం 6 గంటలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలవుతుందని వెల్లడించింది.

## అమిత్ షాతో బండి సంజయ్ భేటీ..

బీజేపీ అగ్ర నేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాతో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ భేటీ అయ్యారు. సోమవారం పార్లమెంటులోని హోం మంత్రి కార్యాలయంలో వీరిద్దరూ భేటీ అయ్యారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవి నుంచి బండి సంజయ్ దిగిపోయిన తర్వాత అమిత్ షాను బండి సంజయ్ కలవడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. దీంతో ఈ భేటీపై ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయాలపై ఇరువురు చర్చించుకున్నట్లుగా తెలుస్తోంది. బండి సంజయ్ తనను కలిసిన విషయాన్ని అమిత్ షా ట్వీట్ చేశారు. తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు వెల్లడించారు.

## రేపు జరగనున్న బీజేపీ ధర్నా వాయిదా

- మొదటి పేజి తరువాయి

ప్రశ్నించింది కోర్టు. బీజేపీ ధర్నాకు దాదాపు 1000 మంది వచ్చే అవకాశం ఉందని న్యాయవాది చెప్పారు. వెయ్యి మందిని కంట్రోల్ చేయకపోతే అక్కడ పోలీసులు ఎందుకని ప్రశ్నించింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇందిరాపార్క్ దగ్గర ధర్నాలు చేస్తే.. లా అండర్ ఆర్డర్ సమస్య రాలేదా అని అడిగింది. బీజేపీ ధర్నాకు పర్మీషన్ ఇవ్వాలని ఆదేశించింది. మరోవైపు ఈనెల 29న జరిగే అమిత్ షా టూర్ లో మార్పులు చేర్పులు జరిగినట్లు తెలుస్తోంది. ఖమ్మం బహిరంగ సభను రద్దు చేసుకుని.. అదే టైంలో హైదరాబాద్ లో పలు కార్యక్రమాల్లో పాల్గొనేలా షెడ్యూల్ మార్చారు. సిటీలో కొంతమంది మేధావులతో భేటీ కావాలని నిర్ణయించినట్లు సమాచారం.

## హరీశ్ రావు! మునుగోడులో మేం లేకుండానే గెలిచారా?

హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర మంత్రి హరీశ్ రావు కమ్యూనిస్ట్ పార్టీలపై చేసిన వ్యాఖ్యల మీద సీపీఐ పార్టీ కూనంనేని సాంబశివరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్యూనిస్ట్ పార్టీలకు మనుషులు లేరు.. కార్యకర్తలు లేరని మంత్రి ఎద్దేవా చేశారు. ఈ వ్యాఖ్యలపై సోమవారం కూనంనేని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులు లేకుండానే మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిచాడా? అని ప్రశ్నించారు. తన వ్యాఖ్యలను హరీశ్ రావు గుండెపై చేయి వేసుకొని చెప్పాలన్నారు.కాగా, మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్... బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పైన స్వల్ప మెజార్టీతో గెలిచింది. అయితే ఈ గెలుపుకు కమ్యూనిస్ట్ పార్టీలు మద్దతివ్వడమే కారణమనే వాదనలు ఉన్నాయి. బీఆర్ఎస్ కు వచ్చిన మెజార్టీ అంతా కమ్యూనిస్ట్ ఓట్ల కారణంగానే వచ్చిందని అంటారు. ఈ నేపథ్యంలో తమ మద్దతు లేకుండానే బీఆర్ఎస్ గెలిచిందా? అని కమ్యూనిస్టులు అధికార పార్టీని పలుమార్లు ప్రశ్నించారు.

## ఈ నెల 29న హైదరాబాద్‌కు అమిత్ షా

- మొదటి పేజి తరువాయి

ఉన్నాయి. దాంతో మిగతా ప్రధాన పార్టీల బాటలోనే బీజేపీ పెద్దలు కూడా ఎన్నికలపై దృష్టి సారించారు. మరోవైపు, త్వరలో బీజేపీలోకి పెద్ద ఎత్తున వలసలు ఉండనున్నాయనే ప్రచారం సాగుతోంది. ఈ పరిస్థితుల్లో అమిత్ షా పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఈవీఎం ఓటింగ్ పై అవగాహన






**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం కిసాన్ నగర్ గ్రామంలో సోమవారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) ఓటింగ్ పై ఆర్ ఐ రాఘవేందర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈవీఎం పని విధానంపై ప్రజలకు వివరించారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉన్నతాధికారుల ఆదేశంతో ప్రజలకు ఈవీఎం ఓటింగ్ పై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో బాల్కొండ మండలంలోని గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఆర్ ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ నగర్ గ్రామ ఉపసర్పంచ్ చించు శ్రీనివాస్ గౌడ్, వార్డ్ సభ్యులు శరత్, స్వామినాథ్, కార్యదర్శి రేణుకా దేవి,కరోబార్ గణేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయన్న, ఉపాధ్యాయులు,పోలింగ్ బూత్ ఏజెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఇర్విన్ గ్రామం లో ఘనంగా కే టి ఆర్ జన్మదిన వేడుకలు



**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర ఐ టి శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా ఇర్విన్ బీ ఆర్ ఎస్ యువకులు ఘనంగా నిర్వహించారు అనంతరం కేకు కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేయసారు తెలంగాణ అభివృద్ధి ప్రదాత ఇంకా ఉన్నత పదవులు చేపట్టి తెలంగాణ ని అభివృద్ధి చేయాలనీ కోరారు ఈ కార్యక్రమం లో ఇర్విన్ బిఆర్ఎస్ నాయకులు రాజమోని జంగయ్య బొడ్డు శంకర్ సూరిగి శివ అల్లజీ నరేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# మణిపూర్ ఘటనపై కేంద్రం విఫలం




**శుభ తెలంగాణ :**సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని పిప్పడ్ పల్లి మోహన్ బీఎస్పీ జిల్లా ఇన్చార్జ్ మణిపూర్ లో జరిగిన సంఘటన పై స్పందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మణిపూర్ లో ఆడపిల్లలపై జరుగుతున్న దుర్మార్గాలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. మణిపూర్ లో ఆడపిల్లలపై జరుగుతున్న దారుణమైన అవమానం. దుర్మార్గానికి పాల్పడుతున్న వ్యక్తులపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోవడంపై కేంద్ర ప్రభుత్వంపై బిఎస్పీ నేతలు మండిపడ్డారు,

# సీఐగా పదోన్నతి పొందిన జోగిపేట ఎస్సై సామ్య నాయక్



**అందోల్ నియోజకవర్గం శుభ తెలంగాణ :** ఉమ్మడి మెదక్ జిల్లా అందోల్ మండలం జోగిపేట పట్టణంలో మంచి పేరు ప్రఖ్యాత లు గాంచి పార్టీలకు అతీతంగా అందరికీ ఒకేలా న్యాయం చేస్తూ విధులు నిర్వహణలో చురుకై పాత్ర పోషించిన జోగిపేట ఎస్సై సామ్య నాయక్ కు సిఐగా పదోన్నతి రావడం సంతోషంకరంగా ఉందని జోగిపేట వాసులు అంటున్నారు సబ్ ఇన్స్పెక్టర్కు సీఐగా పదోన్నతి కల్పిస్తూ ఐజిపి కి మల్టీజోన్ వారు ఉత్తర్వులు వేలువ్రించరు ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఎం రమణ కుమార్ పదోన్నతి పొందిన ఎస్సై సామ్య నాయక్ అభినందించారు అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా విధులు సక్రమంగా నిర్వహించి సుదీర్ఘకాల సర్వీస్ లో ఎలాంటి రీమార్క్ లేకుండా బాధ్యతతో విధులు నిర్వహించి ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందడం చాలా సంతోషంగా ఉందని పదోన్నతి బాధ్యత మరింత పెరిగిందని గుర్తుచేస్తూ పదోన్నతి పొందిన ఇన్స్పెక్టర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా జోగిపేట పరిధిలోనీ యువకులు రాజకీయ నాయకులు ప్రముఖులు ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు ఆనందం వ్యక్తం చేశారు సీఐగా పదోన్నతి పొందిన సామ్య నాయక్ గారికి ఎస్పీ గారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు

# ప్రధాని మోడీ రాజీనామా చేయాలి డి.ఎస్.ఎం....

**మల్కాజ్ గిరి జూలై 24( శుభ తెలంగాణ)**మణిపూర్ సంఘటన పై దేశ ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలి అని దళిత సాలిడారిటీ మూవ్మెంట్ అధ్యక్షుడు వలిగొండ విజయరాజు అన్నారు.మూడు నెలలుగా మణిపూర్ తగలబడుతున్న ఏనాడూ నోరుఎత్తని దేశప్రదాని నేడు మీడియా ముందు మాట్లాడడం మొసలి కన్నీరు కార్చినట్టు ఉంది అని ఎద్దేవా చేశారు.ఆదివారం నాడు మల్కాజ్ గిరిలో గాంధీ చవరస్త దగ్గర మణిపూర్ బాధిత గిరిజన మహిళకు నివాలు అర్పిస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన విజయరాజు మూడు నెలలుగా మణిపూర్ లో ఇంటర్నెట్ నిలిపి వేయడంతో వాస్తవాలు బయటి సమాజానికి తెలియడం లేదని పేర్కొన్నారు.వందల మంది ప్రాణాలు కోల్పోయారు వేల మంది నిరాశ్రయులయ్యారు భయం గుప్పిట్లో బతుకుతున్న ప్రజలకు న్యాయం చేయడానికి ప్రధాని చేసింది ఏమి లేదు శాంతి భద్రతలు నెలకొల్పడంలో విఫలం అయిన మణిపూర్ ప్రభుత్వాన్ని ఎందుకు బర్తరఫ్ చేయడం లేదని ప్రశ్నించారు స్థానిక రాష్ట్ర పోలీస్ వారు ఈ ఘర్షణలకు సహకరిస్తున్నారు అని ఆరోపణలు వచ్చిన చర్యలు ఎందుకు తీసుకోలేదో కేంద్ర హోంమంత్రి అమిత్ షా జవాబు చెప్పాలి అని డిమాండ్ చేశారు.మహిళలను నగ్నంగా ఊరేగించి ఆపైన అత్యాచారం చేసి చంపడం మే నెలలో జరిగితే సంఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం పక్కన పెట్టి వీడియో ప్రచారం చేసిన వారిపై మరియు సోషల్ మీడియా సంస్థలపై కేసులు పెడతామని బెదిరించడం ఏమిటో ఆలోచించాలి,సోషల్ మీడియా వల్లే ఆ సంఘటన బయటకి వచ్చింది అనే విషయం మర్చిపోరాదు.మన ప్రధానికి మహిళలకు అన్యాయం జరిగింది అనే బాధ ఉందా లేక ప్రభుత్వ పరువు పోయింది అనే బాధ ఉందా అనేది అర్థం కావడం లేదు అని పేర్కొన్నారు.ఈ దేశంలో కుల,మత, ప్రాంత భేదం లేకుండా మహిళలకు మాన - ప్రాణ రక్షణ




ప్రభుత్వం కల్పించాలి అని డిమాండ్ చేశారు తక్షణమే ప్రదాని నరేంద్ర మోడీ రాజీనామా చేసి సన్యాసం తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోల్లం సునీల్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముక్క నరహరి, తెలంగాణ క్రైస్తవ సంఘ నాయకుడు బక్క ఏలీయా,డి.ఎస్.ఎం రాష్ట్ర నాయకుడు శ్యామ్ సుందర్, కార్యకర్తలు గొల్లురి శ్రీనివాస్,కొమ్ము తిమోతి మరియు క్రైస్తవ మహిళ సంఘ ప్రతినిదులు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు....




గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వికలాంగునికి బైక్ పంపిణి చేసిన బి ఎల్ ఆర్..

**మల్లాపూర్, జూలై 24,(శుభ తెలంగాణ)**రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా వికలాంగునికి బైక్ పంపిణి చేసిన బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు,టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడిసిన్ చదివే పేద విద్యార్థినులకు ఉచితంగా ఫీజు కట్టే క్రమంలో మల్లాపూర్ డివిజన్ కి చెందిన ఆటో డ్రైవర్ నరసింహా కూతురు గీతాంజలి కి ఫీజు కట్టే క్రమంలో వారి ఇంటికి వచ్చిన సుభాష్ నగర్ కి చెందిన వికలాంగుడు వేముల రమేశ్ (37) నడవడానికి ఇబ్బంది పడుతున్న అని,దయతలచి బండి ఇప్పిస్తే పని చేసుకోవడానికి వీలు వుంటుది అని అడగడంతో వెంటనే స్పందించిన ఆయన తో పాటు నియోజకవర్గం లో ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొంటున్న వారికి ఆసరాగా బి ఎల్ అర్ 10 బైకులను బుక్ చేయగా మొదటి బైక్ నీ తెలంగాణ ఉద్యమంలో కదం తొక్కి,రాష్ట్ర అభివృద్ధిలో ఐటీ,పురపాలక,పరిశ్రమల శాఖ మంత్రిగా తన మార్క్ చూపిస్తూ,దేశం హర్షించే నేతగా,రాష్ట్రం మెచ్చిన నాయకునిగా జన నీరాజనాలు అందుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పంపిణీ చేయడం జరిగింది.అనంతరం వికలాంగుడు వేముల రమేశ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఇబ్బంది పడుతున్న కానీ ఏ నాయకుడు కూడా నన్ను ఆదుకోలేదు కానీ మంచి మనసున్న మారాజు బండారి లక్ష్మారెడ్డి స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 1,30,000(లక్ష 30 వేల రూపాయలు)తో బండి ఇచ్చిన బి ఎల్ అర్ కు జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ మల్లేష్ యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జేన్ శేఖర్,మల్లాపూర్ డివిజన్ కటార్ల భాస్కర్,బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు బీఎల్ఆర్ అభిమానులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా (12) మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగించిన హయత్ నగర్ పోలీసులు..



**శుభ తెలంగాణ :**బాధితులు పోగొట్టుకున్నా తమ సెల్ ఫోనులను తిరిగి వారికి అప్పగించి ప్రజలతో అభినందనలు స్వీకరించిన హయత్ నగర్ పోలీసులు. వివరాల్లోకి వెళితే ఇటీవల హయత్ నగర్ ఠాణా పరిధిలో తమ సెల్ ఫోన్లు పోగొట్టుకోవడం జరిగిందంటూ హయత్ నగర్ ఠాణాలో పలువురు బాధితులు ఫిర్యాదు చేయడం జరిగింది. వెంటనే స్పందించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన హయత్ నగర్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్లో అప్లోడ్ చేసి బాధితులు ఒక నెలలో పోగొట్టుకున్నా 12 సెల్ఫోన్లను గుర్తించి సోమవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుదారులకు అప్పగించడం జరిగిందని ఇన్స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఆర్. నిరంజన్ తెలిపారు. తమ ఫిర్యాదుకు తక్షణమే స్పందించి సెల్ ఫోనులను అప్పగించిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాల్కొండలో డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారుల ఎంపిక





**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలో నిర్మాణం పూర్తిఅయిన డబుల్ బెడ్రూం ఇండ్లు ఎంపికపై సోమవారం గ్రామ సభ నిర్వహించడం జరిగిందని తహశీల్దార్ వినోద్ తెలిపారు.మండల కేంద్రంలోని "ప్రజా కల్యాణ మండపంలో" ఏర్పాటు చేసిన గ్రామ సభకు బాల్కొండ ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, జడ్పీటీసీ దాసరి లావణ్య-వెంకటేష్, సర్పంచ్ భూస సునీత-నరహరి, ఎంపీటీసీలు,అధికారులు ప్రజా ప్రతినిధులు హాజరయ్యారై వారు మాట్లాడారు దేశంలో ఎక్కడా లేని విదంగా నిరు పేదల కోసం డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సకల సౌకర్యాలతో 176 ఇండ్ల నిర్మాణం పూర్తయ్యాయని.ఆగష్టు నెలలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్,ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఎంపీటీసీ సభ్యులు మామిడి దివ్య-రాకేష్,కన్న లింగవ్వ-పోశెట్టి, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ,ఉపసర్పంచ్ షేక్ వాహబ్,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు సాగర్ యాదవ్,వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మాజారోద్దీన్,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎం ఏ షాహిద్,వార్డు సభ్యులు గాండ్ల రాజేష్,పిల్లేండ్ల శివ ప్రసాద్,సయ్యద్ రియాజ్ అలీ,బాద్గుణ రంజిత్ యాదవ్,సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఆర్ ఐ రాఘవేందర్,గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిప్పెరా అశోక్, ఉపాధ్యక్షుడు అర్కరి గంగాధర్,నాయకులు హాస్టల్ రియాజ్, సయ్యద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**శుభ తెలంగాణ :**భారత రాష్ట్ర సమితి తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, రాష్ట్ర మున్సిపల్, ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం మరియు 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి జన్మదినం పురస్కరించుకుని ఆటో నగర్ లోని లూయిస్ బ్రెయిలీ అంధుల పాఠశాలలో సోమవారం ఉదయం 11 గంటలకు కేటీఆర్ గారి స్ఫూర్తితో గిఫ్ట ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా 11 వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్ ఆధ్వర్యంలో 25కేజీ రైస్ బ్యాగ్, 15 లీటర్ల ఆయిల్ క్యాన్, బిస్కెట్ పాకెట్స్ ఇవ్వడం జరిగింది.

కార్యక్రమం లో డివిజన్ ఉపాధ్యక్షులు పొనగంటి నిరంజన్, సీనియర్ నాయకులు మాలకుమ్మరి పరుశరాములు, గన్నారపు కమల్, మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి దీప్తి, ఆయేషా ఫాతిమా, సోషల్ మీడియా అధ్యక్షులు పొడిశెట్టి వాసు, సోషల్ మీడియా కార్యదర్శి నక్క వివేక్, కన్వీనర్ గడ్డం రమేష్, జన్ను విద్య, తడక మౌనిక, దేవరకొండ శ్రీను, దేవరకొండ రవీందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# వి ఆర్ ఏ లకు పేస్కేల్ పట్ల హర్షం వక్తం కే సీ ఆర్ చిత్ర పటానికి పాలాభి షేకం గొడుగు శివ వి ఆర్ ఏ మాడ్గుల్




**శుభ తెలంగాణ :** వి ఆర్ ఏ ల క్రామబద్దికారణలో ఈ వాలా కీలక నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం నీటిపారుదల శాఖ తో పాటు వివిధ శాఖ లో మొదటి కేడర్ వి ఆర్ ఎ లకు పే స్కెల్ చేయాలనీ ప్రభుత్వ నిర్ణయించింది తాతల నుంచి వారస్తవంగా వస్తున్నా వి ఆర్ ఏ ఏ ప్రభుత్వం చేయని పని టి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసి వి ఆర్ ఏ లకు ప్రభుత్వ ఉద్యోగనికి సంబందించిన జీవో ఈరోజు విడుదలచేసింది వి ఆర్ ఏ ల పట్ల ప్రభుత్వనికి వున్నా అభిమానం ను అభినధించి పాలాభి షేకం

# అధ్వానంగా కాదులూరు రోడ్డు



**శుభ తెలంగాణ :** మెదక్ జిల్లా మండల పరిధిలోని కాధ్లూరు గ్రామానికి వెళ్లే దారి ఈ రోడ్డు పొలానికి అనుకుంటే పొరపాటే అధ్వానంగా మారిన బస్టాండు నుండి కాధ్లురు గ్రామానికి వెళ్లే రహదారి పొలానికి వెళ్లే దారి కంటే అద్వానంగా మారిందని గ్రామస్తులు అన్నారు స్కూల్ విద్యార్థులు స్కూల్ వెళ్లాలంటే ఎక్కడ జారీ పడతామోనని భయంతో విద్యార్థులు స్కూల్ వెళ్లలేక పోతున్నారు వ్యవసాయానికి వెళ్లే గ్రామస్తులు నడవడానికి ఘోరంగా ఉందని ఆరోపిస్తున్నారు తొమ్మిదేళ్లుగా ( 9 ఏళ్లుగా) ఇదే నరకయాతన పడుతున్నామని వాహనదారులు మరియు గ్రామ ప్రజలు నడవడానికి ఇబ్బందికరంగా ఉందని ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఈ రోడ్డు గురించి పట్టించుకోని బీటి రోడ్డు వేయించగలరని కాధ్లూర్ గ్రామస్తులు కోరుతున్నారు

**శుభ తెలంగాణ :**
హైదరాబాదులో ప్రశాంతంగా నా ఆఫీసులో వ్యాపార లావాదేవీలను పరిశీలిస్తున్న మా అన్నఅన్నం శ్రీనివాసరావు ఇలాగే పార్టీ లావాదేవీలు వ్యాపారాలు ప్రశాంతంగా చూసుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాం బిజెపి కార్యకర్తలు



# సిపిఎస్ ఉద్యోగుల రథయాత్ర విజయవతం చేద్దాం..




**శుభ తెలంగాణ ::** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని రాష్ట్ర పెన్షన్ స్కీమ్ గురించి మాట్లాడుతూ నూతన పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలనే డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరి పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్వహించనున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర రేపు 25న మన కామారెడ్డి జిల్లా కేంద్రానికి రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కోశాధికారి నరేశ్ గౌడ్ మరియు రాష్ట్ర శాఖ సభ్యుల బృందం చేరుకుంటుంది అని అక్కడే ఉద్యోగ ఉపాధ్యాయులతో భారీ ర్యాలీ అనంతరం సిరిసిల్ల రోడ్ కామారెడ్డి లో బహిరంగ సభ ఉంటుందని ఆ సభకు అందరూ హాజరై విజయవంతం చేయాలని టి.ఎస్. సి.పి.ఎస్.ఇ యు పిట్లం మండల అధ్యక్షులు రూప్ సింగ్ విజ్ఞప్తి చేశారు పిట్లం మండలం లోని వివిధ పాఠశాలల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించి మాట్లాడతు ఆగస్ట్ 12 వ తేదీన చలో హైదరాబాద్ నిర్వహిస్తున్నాం అని తెలిపారు ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలంటే మన పోరాటం తప్పదని అన్నారు , మన పోరాటాల ఫలితంగానే రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్, ఝార?ండ్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ లాంటి రాష్ట్రాలు సి.పి.ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాని ఇటీవల హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికల్లో పాత పెన్షన్ పునరుద్ధరించిన పార్టీకి పట్టం కట్టిన సంగతి తెలిసినదే.పోరట ఫలితంగా మన రాష్ట్రంలో ఫ్యామిలీ పెన్షన్, గ్రాడ్యుటి సాధించుకున్నాం అని గుర్తుచేశారు, ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు వి. రూప్ సింగ్ ప్రధాన కార్యదర్శి రమేష్,జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి రామకృష్ణ . కార్యవర్గ సభ్యులు హాట్టి సింగ్.రమేష్,,బలరాం ,శ్రీనివాస్ , దేవి సింగ్, పోశెట్టి , , హన్నప్ప ,రాములు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి కేటిఆర్ జన్మదిన వేడుకలు



**శుభ తెలంగాణ :**అడ్డగూడూర్ మండల కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ %డ%ఐటి%డ%పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలను తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ గారి ఆదేశాల మేరకు నేడు అడ్డగూడూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ అడ్డగూడూర్ మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేకును కట్,స్వీట్లను పంపిణీ బాణా సంచాలు పేల్చి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రివర్యులు ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంతోపాటు బడుగు వర్గాల వర్గాలకు ఆదర్శ ప్రాయంగా నిలవడమే కాక అన్ని వర్గాల వారి అభ్యున్నతికి పాటు పడిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. రానున్న రోజుల్లో కూడా రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పే ముద్దు బిడ్డ కల్వకుంట్ల తారకరామారావు అని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో యంపిపి దర్శనాల అంజయ్య,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్,స్థానిక సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య, బిఆర్ఎస్ మండల యువ నాయకుడు పరమేష్ గూడెపు,బిఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధానకార్యదర్శి, బాలెంల అరవింద్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు పయ్యావుల రమేష్, నాయకులు పాశం విష్ణు వర్ధన్,బాలెంల విద్యాసాగర్,జక్కుల యాదగిరి,యువజన విభాగం పట్టణశాఖ అధ్యక్షులు గూడెపు నరేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి,బిఆర్ఎస్ నాయకులు,మండల లతీఫ్,యస్ కె జహంగీర్, వీరాస్వామి,మందుల కిరణ్,గూడెపు పరమేష్,బాలెంల అయోధ్య,మేకల ప్రవీణ్, తాడోజు లక్ష్మణాచారి,అలువాల శంకర్,మేకల ప్రవీణ్,సూరారం నవీన్,అఖిల్ యాదవ్,బాలెంల రామక్రిష్ణ,బాలెంల మధు,బాలెంల బాబు,సూరారం రాజు,చిత్తలూరి నరేష్,బాలెంల జనార్ధన్,బాలెంల నరేష్,బాలెంల పరుశరాములు,కత్తుల నరేష్,బాలెంల సుధాకర్,బాలెంల బాబురావు,శ్రీరాముల ప్రదీప్,పనికెర సూర్యకుమార్,అంజయ్య, దామోదర్,సామేల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి - ఏవో మహేందర్ రెడ్డి



**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలోని వన్నెల్ బి గ్రామంలో సోమవారం రైతు బీమాపై రైతులకు అవగాహన సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తేదీ 18.06.2023 వరకు నూతనంగా పట్టాదారు పాస్ బుక్ పొంది 18 నుండి 59 సంవత్సరాలు కలిగిన రైతులు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.గత సంవత్సరం పట్టాదారు పాసు బుక్కులు పొంది ఇప్పటివరకు ఏఈఓ దగ్గర ఏదేని కారణం చేత రైతు బీమా దరఖాస్తు చేసుకొని రైతులు ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలన్నారు.రైతు బీమా కు దరఖాస్తు చేసుకున్న రైతుకు మాత్రమే ఐదు లక్షల రూపాయల బీమా సదుపాయం ప్రభుత్వము కల్పిస్తుందని కావున అర్హత కలిగిన ప్రతి ఒక్క రైతు సంబంధిత ఏఈఓ దగ్గర దరఖాస్తు చేసుకోవాలన్నారు.రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని రైతుల జాబితాను గ్రామపంచాయతీ నోటీస్ బోర్డ్ లో ఉంచడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగులపల్లి కిషన్, ఏఈఓ నిహారిక, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

**శుభ తెలంగాణ ::**కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని సోమవారం నాడు సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి వీఆర్ఏ జెసి తరఫున పాలాభిషేకం చేసి పండగ చేసుకున్నారు అనంతరం సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలియజేస్తూ పండగ వాతావరణం లో మునిగారు. వివరాల్లోకి వెళితే వీఆర్ఏ వ్యవస్థను పర్మినెంట్ గా రద్దు చేస్తూ వారి ఉద్యోగాలను పే స్కేల్ అమలు చేస్తూ పర్మినెంట్ చేస్తూ జీవో జారీ చేశారు. నీరటి మస్కూర్ లస్కర్ వంటి కాలం చెల్లిన పేర్లతో పిలువబడిన భూస్వామ్య వ్యవస్థకు చిన్నాహాలుగా మిగిలిన వీఆర్ఏ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. వీఆర్ఏలను ఇతర



శాఖలలో అర్హతలను బట్టి పునరుద్ధరిస్తూ వారికి పర్మినెంట్ పే స్కేల్ తో జీవో చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏ ల జే ఏ సి నాయకులు వీఆర్ఏలు తదితర పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు



**శుభ తెలంగాణ :** ముందుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ 47వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ అదేవిధంగా కురవి మండల సీనియర్ బిఆర్ఎస్ పార్టీ జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో మంత్రి సత్యవతి రాథోడ్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించుకొని అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇలాంటి పుట్టినరోజు మరి ఎన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, బీఆర్ఎస్ నాయకులు కొమ్మి నేని రవీందర్, గుగులోత్ శ్రీరాం నాయక్, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మన్యు, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి,బాదే నాగన్న, నరహరి, సీనియర్ నాయకులు కిషోర్, గుగులోత్ నెహ్రూ నాయక్,డా.సుందర్ నాయక్,బోడ శ్రీను, సర్పంచ్ హరీష్, కొప్పుల వెంకట్ రెడ్డి,హాచ్య నాయక్, అర్జున్ చౌహాన్, తొట్టి శ్రీను, బొమ్మకంటి వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై కేంద్రం ఎందుకు మాట్లాడట్లేదు.

**శుభ తెలంగాణ :**గూడూరు మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది మణిపూర్ లో జరిగిన ఆడవారిపై నగ్నంగా ఊరేగింపు హత్య వెనుక కేంద్రం ఇప్పటికి కూడా ఎందుకు స్పందించకపోవడం సిగ్గుచేటు అని కేంద్రం ఈ సంఘటనపై బదులు ఇవ్వాలని లేకపోతే పీఎం నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని రాష్ట్ర నాయకులు తవ్వల. జైపాల్ డిమాండ్ చేశారు. ఇంత అరాచకమైన పాలన ఒక్క బీజేపీ లోనే జరుగుతున్నదని బిజెపి ప్రభుత్వం వచ్చి ప్రజలను ఏమి ఉద్ధరించిందని ప్రజలకు కావాల్సిన కనీస వసతులు ఏం చేసిందని గొప్పలు చెప్పుకోవడం తప్ప బిజెపి ప్రభుత్వం ఏమి చేయలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చీదురి హరీష్,జిల్లా



ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్, జిల్లా నాయకులు ఎడ్ల రమేష్,ఎడ్ల సైదులు ,గుమ్మడి సుధాకర్, బత్తుల యాదగిరి, బొబ్బిలి శీను, స్వామి, మధు, సంపత్ , కొట్టెం శీను, కురింద కళ్యాణ్, కోమినేని రవీందర్ తదితరు పాల్గొన్నారు.

## ప్రమాదపుటంచుల్లో అంగన్వాడీ చిన్నారులు...



అంగన్వాడీ కేంద్రం ముందు ప్రమాదకరమైన గుంత...
పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి...

**శుభ తెలంగాణ :**జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి లో అంగన్వాడీ సెంటర్-2 ముందు ప్రమాదకరంగా డ్రైనేజి గుంత తీశారు. దీంతో అంగన్వాడీలకు వచ్చే చిన్నారులు గుంతలో పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపిల్లలు ఈ గుంటలో పడే ప్రమాదం ఉన్నదని,గ్రామంలో నుండి వచ్చే డ్రైనేజీ నీరు గుంత తీయడంతో అక్కడే నీరు నిలిచిపోతున్నాయని, దీంతో దుర్వాసన వెదజిల్లుతుందని, ప్రజలు రోగాల బారినబడే అవకాశం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ మధ్యలో స్కూల్ ముందు ఎందుకు?! గుంత తీసారనేది అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నడానటానికి నిలువెత్తు నిదర్శనం. ఇప్పటికైనా సమస్య పట్ల ఉన్నతాధికారులు స్పందించి చిన్నారులకు న్యాయం జరిగేలా చూడాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నూతన ఎస్సైని శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నేతలు

**నర్సింహులపేట, శుభ తెలంగాణ :**నర్సింహులపేట ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన గంద్రాతి సతీష్ ను స్థానిక గ్రామ బిఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ కర్ల నాగన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో ముందుకు సాగుతుందని,ప్రజలకు పెరుగైన సేవలు అందిస్తుందని ప్రతి ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ



వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆలయ చైర్మన్ బొల్లం రమేష్,పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,వేముల రాంరెడ్డి,మండల యూత్ మాజీ అధ్యక్షుడు బండి రమేష్,రైతు సమన్వయ సమితి సభ్యుడు కొండ్రెడ్డి యాకన్న, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు మంద వెంకన్న,సంకపల్లి నరసింహారెడ్డి,భారీ లింగన్న యాదవ్,అంకం రామకృష్ణ,శివ ప్రసాద్,మదార్,నిమ్మల కుమార్,పెండెం యాదగిరి, తదితరులు ఉన్నారు.

## సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసిన టేక్మాల్ విఆర్ఏలు



**శుభ తెలంగాణ :** మండల కేంద్రంలో టేక్మాల్ మండల తాసిల్దార్ ఆఫీస్ ఆవరణలో వీఆర్ఏలు సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం వీఆర్ఏలు మాట్లాడుతూ తాతల, తండ్రుల కాలం నుంచి తరతరాలుగా గ్రామాల్లో సహాయకులుగా పనిచేస్తున్న వీఆర్ఏలకు 'పే స్కేలు' అమలుపరుస్తూ, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తూ ఆదివారం నాడు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు ఈరోజు సచివాలయంలో జీవో కాపీని వీఆర్ఏ జేఏసీ నేతలకు అందజేశారు, ఈరోజు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మరియు కేటీఆర్ వీఆర్ఏ లకు రెగ్యులర్ చేస్తూ జి ఓ నెం 81 జారీ చేస్తూఅందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా టేక్మాల్ మండల కేంద్రం లో మండల వీఆర్ఏ లు కెసిఆర్ గారికి మరియు యువ మంత్రి కేటీఆర్ గారి జన్మదిన వేడుకల సందర్భంగా కేటీఆర్ గారికి కేక్ కట్ చేసి కేటీఆర్ ఫ్లెక్సీ లకు పాలాభిషేకం వీఆర్ఏలు చేశారు ఇట్టి కార్యక్రమంలో వీఆర్ఏలు రాధాకృష్ణ గౌడ్ హనుమంతు భూమయ్య వీరేశం సక్కుబాయి సవిత సుమలత మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పిస్తాం..

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి..



**ఎల్బీనగర్, జులై 24 శుభ తెలంగాణ :** ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతి ఒక్క కాలనీకి మంచినీటి సౌకర్యం కల్పిస్తాం అని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వాటర్ వర్క్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాటర్ వర్క్స్ ఎండి దానకిషోర్ని కలసి ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో దాదాపు 80% అన్ని ఇండ్లకు మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇంకా 43 కిలోమీటర్ల మేర వాటర్ లైన్స్ కోసం అనుమతులు అందరు చేయడం జరిగింది. అధికారులతో మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్ని కిలోమీటర్లు వాటర్ లైన్స్ పూర్తి చేశారని అడగడం జరిగింది. 28 కిలోమీటర్ల మేర వాటర్ లెన్స్ పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగతా 15 కిలోమీటర్లు మేరా పనులు తొందరగా పూర్తి చేస్తాము అని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు తాగునీటి కొరత రాకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు . నియోజకవర్గంలో కొత్త కాలనీలు ఏర్పడుతున్న నేపథ్యంలో ముందుగా మంచినీటికి ప్రాముఖ్యత ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్క కాలనీ వాసులకు మంచినీటి కొరత లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఎం అమరేందర్ రెడ్డి, వాటర్ వర్క్స్ 10ఎ,10బి జనరల్ మేనేజర్లు బలరాం రాజు, వినోద్, అధికారులు సరిత, రవీందర్ రెడ్డి, రమ్యభారతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇనగల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



**శుభ తెలంగాణ ::**గీసుగొండ మండల నంద నాయక్ తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బాదావత్ గోవింద్ సోమవారం అకాల మరణం చెందినారు. టిపిసిసి సభ్యులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇనగల వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాదావత్ గోవింద్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు

## మంజీరా నదిలో మహిళ దూకి ఆత్మహత్య..

**శుభ తెలంగాణ :** బొల్లఖ్ పల్లి శివారులోని గల మంజీరా నది వంతెన పైనుండి నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న మహిళ మృతి వివరాల్లోకి వెళితే కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని చిన్న కొడప్గల్ గ్రామానికి చెందిన కటిక రుక్మవ \w/ విట్టల్ వయసు 70 కటికే వృత్తి ఇంట్లోనే గృహిణి రాలుగా ఉండేది ఆమెకు జీవితంపై విరక్తి చెంది తోచని పరిస్థితిలో ఆత్మహత్య చేసుకుందని ఆమె కుమారుడు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ కు తరలించినట్లు పిట్లం ఎస్సై విజయ్ కొండ తెలిపారు.



# శ్రీ నిమిషంభ ఆలయం సందర్శించిన టి.టి.డి అధికారి



**శుభ తెలంగాణ :**నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోని గత కొన్ని శతబ్దాలకాలంగా ఉన్నటివంటి పురాతన ఆలయ చరిత్ర అమోగమని తిరుమల తిరుపతి దేవస్థాన తిరుపతి అధికారి డా.రామనాథం అధికారికంగా నిమిషాంభ ఆలయాన్ని తనిఖీ చేసి అన్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ నిమిషంభ ఆలయ%శీ% చరిత్ర ఆధారాలు సేకరించి ఆలయానికి భక్తులకు కావలసిన మౌలికసౌకర్యాలు గురించి అంచనా వివరాలు ఆలయ సేవకులను అడిగి తెలుసుకున్నారు,ఆలయ భూములను పరిశీలన చేశారు.అధికారితో ఆలయ సేవకులు బి.అర్.నర్సింగ్ రావు ఆలయ చరిత్ర పూర్వపు ఆధారాలు, అల్లకొండ చరిత్ర పుట్టు పూర్వోత్తరాలు అధికారికి వివరించారు.గతంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో పూజారి కీ,శే,ఆకెళ్ళ విభూషణ శర్మ కుమారుడైన ఆకెళ్ళ దశ కంట శాస్త్రి శ్రీ నిమిషంభ ఆలయాన్ని సందర్శించి ఆయన స్వయంగా
రచించిన శ్రీ నిమిషంభ శతకం పుస్తక%శీ%పై అధికారి హర్షం వ్యక్తం చేశారు.అధికారి వెంబడి ఆలయ పూజారి బి.కృష్ణ రావు జోషి, నర్సింగ్ రావు,చౌదరీ బి. గంగాధర్, బి.రవి కిరణ్, బి.సత్యనా రాయణ,బి.నరేష్ కుమార్, బి.వరుణ్,బి.విష్ణు వర్ధన్, బి.నర్మవ్వ ఉన్నారు.

# మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన డోర్నకల్ బిఆర్ఎస్ శ్రేణులు.




**డోర్నకల్ జూలై 24 శుభ తెలంగాణ :**బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర ఐటీ %ఉ% పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 47వ జన్మదినాన్ని పురస్కరించుకొని డోర్నకల్ మండలం అధ్యక్షుడు నున్న రమణ .మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు డోర్నకల్ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకను కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నున్న రమణ, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ చైర్మన్ వీరన్న మాట్లాడుతూ తెలంగాణను ప్రపంచ దేశాలు గుర్తించే విధంగా ముందుకు సాగుతూ మంచి పేరు తెచ్చారన్నారు. ఐటీలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న మంత్రిగా పేరు తెచ్చుకున్నారన్నారు. తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేస్తున్న సేవలు ఘనమైనవి అని, తండ్రికి తగ్గట్టుగానే తనయుడు కూడా ప్రజలకు మంచి సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్నా అన్నారు. అదేవిధంగా డోర్నకల్ మండలంలో 28 నుండి నిర్వహించే శాసనసభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరిస్తూ గ్రామ గ్రామాన నిర్వహించే పర్యటను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని మండల అధ్యక్షులు నున్న రమణ అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్లు శరత్, అశోక్, సురేందర్ జైన్, కో ఆప్షన్ మేంబర్ లు మారబోయిన రాంబద్రం, అజిత్ మియా, బిఆర్ఎస్ నాయకులు కొత్త వీరన్న, యశోదర్ జైన్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎస్ కే లాల్ మియా, ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు ఏపూరి వెంకటేశ్వర్లు, మహిళా టౌన్ అధ్యక్షురాలు వెంకటమ్మ, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న మంత్రి ఎర్రబెల్లి

- రాష్ట్రంలో తిరిగి కెసిఆర్ ప్రభుత్వం
- దేశంలో ఈ సారి brs సర్కార్
- BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ గారి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎర్రబెల్లి



**తొర్రూర్ డివిజన్ శుభ తెలంగాణ :** BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తమ ఇంటి ఇలవేల్పు యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ... కేటీఆర్ గారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవనం సాగించాలి అన్నారు. మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని కోరారు. అలాగే తండ్రికి తగ్గ తనయుడుగా తెలంగాణ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ బంగారు తెలంగాణ దిశగా దూసుకుపోతున్న మంత్రి కేటీఆర్ బంగారు తెలంగాణ ధ్యేయంగా నిరంతరం ప్రజల మనసులను దోచిన మహోన్నతమైన ప్రజానాయకుడిగా వెలుగుతూ కెసిఆర్ గారు చూపిన బాటలో మరెన్నో ఉన్నత శిఖరాలు చేరాలని భగవంతుని ప్రార్థించినట్లు మంత్రిగారు తెలిపారు. అలాగే రాష్ట్రంలో, దేశంలో %ఎతీం% ప్రభుత్వం అధికారంలోకి రావాలని కూడా ఆకాంక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రం, దేశం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామని చెప్పారు.

# ఇచ్చిన హామీలను మరచిన టిఆర్ఎస్ ప్రభుత్వం

- తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చిన కేసీఅర్ ప్రభుత్వంన్ని గద్దె దింపాలి
- బిజెపి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా



**శుభ తెలంగాణ :**కుమురం భీం జిల్లా// జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట బిజేపి ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని కేసీఅర్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను కేసీఆర్ చేసిన మోసాలు మొత్తం బయటపడ్డాయని ప్రజలు చైతన్యవంతులు అయ్యారని కేసీఅర్ చేస్తూన్న అవినీతి అక్రమ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పెట్టున్నాము అని అన్నారు. కేంద్ర పథకాలను అమలు చేసే విషయంలో కూడా అంత మేమే చేసినట్లు చెప్పుకుంటూ పోయే కేసీఆర్ అటలు ఇక సాగవు అని అన్నారు. నిరుపేద ప్రజలకు డబుల్ బెడ్ రూం లు ఇస్తామని బిరలు పల్కిన కేసీఅర్ తొమ్మిది ఎండ్లుగా పరిపాలన చేస్తూన్న కేసీఅర్ ప్రభుత్వం ఎంత మందికీ డబుల్ బెడ్ రూం లు ఇచ్చింది అని, ఇంటికో ఉద్యోగం అన్నాడు, ప్రతీ ఒక్క రైతూ కీ రుణమాఫీ అన్నాడు అవి ఎక్కడా పోయాయి అని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కుక్కల ఉంటానని అన్న ఆ కేసీఆర్, రాష్ట్ర ప్రజలకు ఇప్పుడూ ఆ కుక్కల విశ్వాసంతో ఎందుకు లేదు. డబుల్ బెడ్ రూం లు కట్టిఇస్తా అని చెప్పి అబద్ధపు హామీలను రాష్ట్ర ప్రజలు ఇక నమ్మలేరు అని రాష్ట్రంలో బిజేపి నీ అధికారంలో తెచ్చి , కేసీఅర్ ప్రభుత్వంనికి గుణపాఠం చెప్పాలి అన్నారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటూ మండలల నాయకులు మోర్చల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలు పరిష్కారించాలి

- ఎస్,ఎఫ్,ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్
- ఎస్,ఎఫ్,ఐ. జిల్లా కమిటీ ఆద్వర్యంలో జీపు జాత ప్రారంభం




**శుభ తెలంగాణ :**జిల్లాలో నెలకొన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్,ఎఫ్,ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎస్,ఎఫ్,ఐ జిల్లా కమిటీ ఆద్వర్యంలో జీపు జాతను ప్రారంభించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..తొర్రూర్ డివిజన్ ఉన్న ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పేరుకు పోతున్నా,ఐన ఇక్కడ ఉన్న అధికారుల నిమ్మకునిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు..అలగే రాష్ట్రంలో దాదాపు 3800 కోట్ల పెండింగ్ స్కాలర్‌షిప్ ,ఫీజు రీయంబర్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పట్ల మధు మాట్లాడుతూ... మన ఊరు – మన బడి పథకం కాంట్రాక్టర్ల పాలు ఐంది అన్నారు...మెదటి విడుతలో పనులు ఇప్పటి వరకు పూర్తి కాలేదు,పూర్తి ఐన పనులు కూడా నాసిరకంగా చేసి,చేతులు దులుపు కున్నారు అన్నారు..జిల్లా లో చాలా గురుకులాలు నిర్మించిన,వాటికి సొంత భవనాలు కేవు అన్నారు.ఖళిగా ఉన్న టీచర్,వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ,కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.. ఈ యాత్ర ప్రధాన ఉద్దేశం జిల్లా లో విద్యా రంగ సమస్యలు లేకుండా చేయడమే అన్నారు... విద్యార్థులు అందరూ అపూర్వ స్వాగతలు పలికి,మా యాత్రను విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వీరబాబు,సహయ కార్యదర్శి జ్యోతి జిల్లా నాయకులు రజిత అమీర్,జశ్వంత్,అనిల్,అఖిల్,ప్రవీణ్,యాకన్న,మహేష్,వినయ్ పాల్గొన్నారు

# వర్షంలోనే వంట వార్పు



**శుభ తెలంగాణ :**రోజురోజుకు గ్రామపంచాయతీ సిబ్బంది సమ్మె ఉధృత స్థాయికి చేరుకోవడం, వారి సమ్మెలో రోజుకొక రీతిలో వాళ్ళ డిమాండ్లను తెలుపుకుంటూ ప్రతి కార్మికుడు వారి సమస్యలను తెలంగాణ ప్రభుత్వానికి తెలియపరచుకుంటూ వచ్చే ఈ సమ్మెలో అందరూ భాగస్వాములై రకరకాల సమ్మెలతో ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన కూడా తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం చాలా బాధకరమని అయినా కూడా సమ్మెను ఆపేది లేదని ఎన్ని రోజులైనా సమ్మెలోనే మా గ్రామ పంచాయతీ సిబ్బంది ఉంటామని ప్రభుత్వం దిగివచ్చి మా డిమాండ్లను నెరవేర్చేంతవరకు సమ్మెను ఆపేది లేదని, మరియు ఈ వంటావార్పు కార్యక్రమానికి మద్దతుగా మండల కార్యదర్శిలు సంఘీభావం తెలుపుతూ పాల్గొన్నారని గ్రామ పంచాయతీ జేఏసీ మండల ఉపాధ్యక్షులు భక్తుల .వెంకన్న సోమవారం వంటావార్పు కార్యక్రమంలో అన్నారు. భారీ వర్షాలు వచ్చిన, పిడుగులు పడ్డ, మా ఆరోగ్యాలు పాడైపోయిన మా లక్ష్యం వైపునే పయనిస్తామని వంట వార్పు లో మా గూడూరు మండల గ్రామ పంచాయతీ సిబ్బంది ఏకమై జాతీయ రహదారిపైనే ఈ వంటలు చేపట్టడం జరిగిందని ఇకనైనా ప్రభుత్వం దిగివచ్చి మా గ్రామ పంచాయతీ సిబ్బంది కి న్యాయం చేయాలని తగిన రీతిలో తెలంగాణ ప్రభుత్వం బదులు ఇవ్వాలని వారన్నారు. ఈ సమ్మెలో మండల అధ్యక్షులు గోపాల్ ,ఉపాధ్యక్షులు వెంకన్న, మండల్ ప్రధాన కార్యదర్శ మొయినోద్దీన్, సీనియర్ కరోబార్లు, సత్యనారాయణ ఉప్పలయ్య, ముత్తయ్య, ఐలయ్య, వెంకటేష్,వెంకటయ్య, లక్ష్మయ్య, వీరమల్లు, రాజు, వెంకన్న, సంతోష్, లక్ష్మి, ఎల్లమ్మ జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు 47వ జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర గిరిజన, స్త్రీ



- శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
- మంత్రి సత్యవతి రాథోడ్ గారికి విద్యార్థులకు ఘన స్వాగతం పలికారు.
- విద్యార్థుల మధ్యలో కూర్చుని మంత్రి సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.

**శుభ తెలంగాణ :**తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి చేసిన సేవలను మరియు భారత దేశంలో హైదరాబాద్ నగరాన్ని ఐటీ రంగంలో ప్రథమ స్థానంలో ఉంచి,వారు సాధించిన ప్రగతి, అభివృద్ధిని గుర్తు చేస్తూ,వారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకే కాకుండా భారత యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కుమారి అంగోత్ బిందు, శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్, ఆర్ సి ఓ రాజలక్ష్మి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తుల ఆర్థిక సహకార పథకం పారదర్శకంగా అమలు చేయాలి.

రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య.
రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో వినతి.

**శుభ తెలంగాణ :**బీసీ కుల వృత్తి దారులకు ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహకార పథకం పారదర్శకంగా అమలు చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య డిమాండ్ చేశారు. సోమవారం రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కొందూరు శశాంక కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పున్న%శీ% సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బిసి కుల వృత్తిదారుల సహకార ఆర్థిక పథకం పారదర్శకంగా అమలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టి.. రజక వృత్తిదారులకు ప్రత్యేక స్థానం కల్పించాలని ఆయన కోరారు. బీసీ కులవృత్తులు కొనసాగించే వారిలో రజకులు అన్ని విధాలుగా వెనుకబడి ఉన్నారని కులవృత్తిని కోల్పోయి పట్టణాలకు వలస వెళ్లి పూట గడవని పరిస్థితుల్లో రజకులు ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి రజకవృత్తిదారులకు బీసీ కులవృత్తిదారులకు అందజేసే సహకార ఆర్థిక పథకంలో ప్రత్యేక స్థానం కల్పించి రజక వృత్తిదారుడు ఆదుకోవాలని అన్నారు. రజక వృత్తిదారుల సంఘం నుండి వినతి పత్రం తీసుకున్న నిరంతరం జిల్లా కలెక్టర్ స్పందించి మీ వినతిని ప్రభుత్వానికి చేరవేస్తానని జిల్లా కలెక్టర్ కొందూరు శశాంక హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు దుగ్గి లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వరిపెల్లి పూర్ణ, జిల్లా సహాయ కార్యదర్శి పొడగంటి శేఖర్, జిల్లా నాయకులు నిమ్మల సోమయ్య, దుగ్గి రవి, చింతల రాజు, సందీప్, మధు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి & ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారి అదేశాలు మేరకు...
- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు శ్రీ కేటీఆర్ గారి జన్మదినం సందర్భంగా...
- ఈ రోజు రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బస్సు స్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.



**శుభ తెలంగాణ :** రాయపర్తి మండల ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ జిల్లా నాయకులు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ నయీమ్, గబ్బేట బాబు, రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపీటీసీ లు బిల్లా సుభాష్ రెడ్డి, ఐత రామ్ చందర్, మండల పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు చెవ్వు కాశినాథం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ ఉష్మాన్, కుందూరు యాదగిరి రెడ్డి, సర్పంచ్ లు లేతకుల యాదవ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, గుడెల్లి శ్రీనివాస్, దేదావత్ వెంకన్న, ఎంపీటీసీ భూక్యా గోవింద్ నాయక్, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ముద్రబోయిన సుధాకర్, చందు రామ్, ఐత కుమార్, పరుపాటి రవీందర్ రెడ్డి, పోగులకొండ వేణు, మంద యాకుబ్ రెడ్డి, బద్దం రంగా రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, గౌస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ మతోన్మాద మారణకాండ అత్యంత దారుణం.




- మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలి.:
- సిపిఐ, సిపిఎం పార్టీల డిమాండ్.

**శుభ తెలంగాణ :**మణిపూర్ మతోన్మాద మారణకాండ అత్యంత దారుణమని, అక్కడ అధికారంలో ప్రభుత్వాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూర్ మండలంలో గాంధీ సెంటర్లో సిపిఐ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మణిపూర్ లో జరుగుతున్న మతోన్మాద హింసకాండకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం, రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వరరావు, సిపిఎం జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు హాజరై మాట్లాడుతూ మణిపూర్ లో మూడు నెలలుగా భయానక మారణ హోమం జరుగుతున్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధాని మోడీ ఈ విషయంపై మాట్లాడకపోవడం దారుణం అన్నారు. ఈ ఘటనను సుమోటోగా తీసుకుంటామని సుప్రీంకోర్టు తీవ్రంగా వాక్యానించడంతో ప్రధాని ముసలి కన్నీరు కారుస్తూ నేరస్తులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటనలకే పరిమితమవుతున్నాయి తప్ప చర్యలు మాత్రం శూన్యమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి మహిళా గా ఉన్న రాష్ట్రపతి కూడా ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత 79 రోజులుగా గిరిజన మహిళలపై అత్యంత క్రూరంగా దాడులు దౌర్జన్యాలు జరుగుతా ఉంటే ప్రధాని మోడీ మౌనం వెనుక ఆంతర్యమేమిటని వారు విమర్శించారు. గిరిజన మహిళలను నగ్నంగా రోడ్లపై ఊరేగించి, అత్యంత క్రూరంగా అత్యాచారం చేసి హత్య చేస్తే అది చేసిన హంతకుల మీద ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం సిగ్గుమాలిన చర్య అని వారు అన్నారు. అంత జరుగుతా ఉంటే ఆ రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం మతతత్వ శక్తులను పెంచి పోషిస్తున్నారనడానికి ఇది నిదర్శనం అని అన్నారు. ఈ చర్యలు గిరిజన సంస్కృతిని నాశనం చేసి గిరిజనులను అడవులకు దూరం చేసి, కాషాయ కార్పొరేట్లకు కట్టబెట్టడంలో కుట్రలో భాగంగానే హింసను పెంచి పోషిస్తుందని, వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వ మతోన్మాద పాసిస్టు విధానాలను వ్యతిరేకంగా ప్రజలందరూ ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కలగజేసుకొని అక్కడ ఉన్న ప్రభుత్వాన్ని రద్దుచేసి, దానికి కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలని, ఈ దమన కండ ను వెంటనే నిలిపివేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని వామపక్ష పార్టీలను ప్రజాసంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం డి యాకూబ్, సిపిఐ నాయకులు బంధు మహేందర్, గణపురం లక్ష్మణ్, జమ్మల శ్రీను, దొనక దర్గయ్య, మంగళపల్లి మల్లయ్య, ప్రభాకర్, కోటగిరి కాంతం, నారాయణ, ఎర్ర వెంకన్న, మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలు బొల్లం మమత, అఫ్జల్ బీ, భారతమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేటిఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా విద్యార్థికి ఆర్థికసాయం

రూ.1,76,475 అందజేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్



**శుభ తెలంగాణ :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ %డ% పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా కేటిఆర్ విజ్ఞప్తి మేరకు తుంగతుర్తి నియోజకవర్గంలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు చిత్తలూరి వేణు గౌడ్ భువనేశ్వర్ లోని ఎఎస్ బీమ్ యూనివర్సిటీలో ఎంబీఏ చదువుతున్నాడు, నిరుపేద కుటుంబానికి చెందిన వేణు కాలేజీ ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం స్థానిక నాయకులు తెలియజేయడంతో తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ తన సొంత డబ్బులతో వికలాంగుడు చిత్తలూరి వేణు ఎంబీఏ 1వ సెమిస్టర్ ఫీజు రూ.1,76,475 చెక్కును వారికి అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుడు, విద్యార్థి చిత్తలూరి వేణు గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన నాకు మంత్రి కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా నా ఎంబీఏ మెదటి సెమిస్టర్ కాలేజీ ఫీజు కోసం రూ.1,76,475 చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ కి రుణపడి ఉంటానని అన్నారు.

# గాంధీభవన్లో కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

- పాల్గొన్న టీపీసీసీ కార్యదర్శి, టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి



**ఇబ్రహీంపట్నం, శుభ తెలంగాణ :**జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం కాంగ్రెస్ ఏఐసీసీ సెక్రెటరీ మన్సూర్ అలీఖాన్ అధ్యక్షతన గాంధీ భవన్ లో నిర్వహించారు. ఈ ముఖ్య నాయకుల సమావేశంలో టీపీసీసీ కార్యదర్శి, టీపీసీసీ ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి పాల్గొన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ తాజా పరిస్థితుల తో పాటు ఇతర పార్టీల స్థితిగతుల గురించి మాట్లాడుకోవడం జరిగింది. అధిష్టానం నిర్ణయం మేరకు అందరూ కలసికట్టుగా అభ్యర్థి గెలుపునకు కృషిచేయాలని ఆశావహులకు పార్టీ స్పష్టం చేసింది. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తుంది. అనంతరం ఏఐసీసీ సెక్రెటరీ మన్సూర్ అలీఖాన్ మర్యాదపూర్వకంగా కలసి శాలువతో ఘనంగా దండెం రాం రెడ్డి సత్కరించారు.

# మేడిపల్లి డబుల్ బెడ్ రూమ్ కేటాయింపు లో అవకతవకలు



**మేడిపల్లి జులై 24 శుభ తెలంగాణ :**–మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కేటాయింపులో హడావుడిగా అర్హులైన లబ్ధదారులకు కాకుండా పారదర్శకంగా లాటరీ ద్వారా కాకుండ, కేవలం అధికార పార్టీ నాయకులు సూచించిన వారికి కేటాయింపు చేశారు. కవునా తక్షణమే వాటిని రద్దు చేసి మళ్ళీ అర్హులైన లబ్ధిదారులకు కేటాయింపు చెయ్యాలని భారతీయ జనతాపార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ తరపున ఈ రోజు మేడిపల్లి మండల ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పీర్జదిగుడా కార్పొరేషన్ అధ్యక్షుడు నమిలికొండ అనిల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా సీనియర్ నాయకులు కొంపల్లి మోహన్ రెడ్డి , మేడ్చల్ జిల్లా ఇన్చార్జి వేముల నరేందర్ రావు ,ఘట్కేసర్ ఎంపిపి సుదర్శన్ రెడ్డి మేడ్చల్ జిల్లా యువమోర్చా అధ్యక్షుడు బండారు పవన్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జైపాల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చితరంజన్ రెడ్డి, శ్రీ సుధా జహీదా బేగం,గీతారాం రాణి సుధాకర్ సుజాత నాయుడు, ఏనుగు రాజశేఖర్ పల్లె బాలరాజ్, ఆకుల కమలాకర్ మెట్టు మహేందర్ రెడ్డి వాసుదేవ్ , రజిని రెడ్డి గిరి గౌడ్ ప్రవీణ్ రెడ్డి, పన్నల కరుణాకర్ గిరిబాబు, స్వరూప్ నెల్లపు శ్రీనివాస్ బాల్ రెడ్డి నవనీత మోహన్, లచ్చిరాం ప్రభాకర్ రెడ్డిమాధవి అనురాధ సుజాత రెడ్డి, సుగుణ నవ్య రెడ్డి, రాజమణి రాజేందర్ రెడ్డిదయాకర్ రెడ్డి మల్ల రెడ్డి పారుపల్లి సంతోష్ సంకీర్త జానీ పవన్ సాయి పుష్పలత రజిత

# కాంగ్రెస్ పార్టీ యూత్ గ్రామ కమిటీ ఎన్నిక

## యూత్ అధ్యక్షునిగా తెలగమళ్ల ప్రశాంత్ కుమార్



**ఇబ్రహీంపట్నం జూలై 24 శుభ తెలంగాణ :**యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నెర్రే శ్రీశైలం అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షులు మాస్కు నరసింహ, మండల పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు లిక్కి పాండురంగారెడ్డి, పార్టీ యూత్ అధ్యక్షులు మోటే శ్రీశైలం ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సమావేశం అనగానే అంకితభావంతో సమావేశానికి హాజరైనందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేడు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కోసం స్వయంగా ఎంతోమంది నిస్వారదంతో పార్టీ కోసం పనిచేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాయడం ఖాయమని దిమ్మ వ్యక్తం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ యూత్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. యూత్ అధ్యక్షులుగా తెలుగమల్ల ప్రశాంత్, కుమార్ కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ముచ్చర్ల జంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు పార్టీ కోసం పార్టీ గెలుపు కోసం తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పాశం జయ ప్రకాష్ ,యాత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పజిల్ ,బన్నే జంగయ్య, సంగం మల్లేష్,సాజిద్ షహీద్, సామ రవి, మధు,జంగయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్మెట్ ఠాణా సిబ్బందికి రెయిన్ కోట్లు పంపిణీ...

- సురక్ష సేవా సంఘం, ముత్తూట్ ఫైనాన్స్ వారి సహకారంతో...



**అబ్దుల్లాపూర్మెట్, జూలై 24 శుభ తెలంగాణ :**ప్రస్తుతం వర్షాకాలంలో పోలీసు వారి విధి నిర్వహణలో చాలా కష్టంగా ఉంటుంది. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా సమాచారం రాగానే క్షణాల్లో హాజరయ్యే బ్లూ కోల్ట్స్ సిబ్బంది బాధలు దృష్టిలో పెట్టుకొని సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో ముత్తూట్ ఫైనాన్స్ సహకారంతో రెయిన్ కోట్లు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ ఇన్స్పెక్టర్ మన్మోహన్, సబ్ ఇన్స్పెక్టర్లు కిషన్ నాయక్, కరుణాకర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, సురక్ష సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిక్కర గోపిశంకర్ యాదవ్, ఈసీ మెంబర్ అచిని మహేష్, సలహాదారులు నాగవల్లి యాదగిరి, కార్యవర్గ సభ్యులు బాత్కుల శ్రీనివాస్ గౌడ్జ్, రవి, సత్యనారాయణ, నవాజ్ పాషా, శ్రావణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిశుభ్రత కోసం పారిశుధ్య కార్మికులుగా సర్పంచ్ ,





**శుభ తెలంగాణ :**చింతపల్లి మండల కేంద్రంలోని గ్రామ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి మారారు. కొద్ది రోజులుగా పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉండడంతో గ్రామంలోని వీధులన్నీ చెత్తతో పేరుకుపోయాయి. ప్రజలు అవస్థలు పడుతుండడంతో గ్రామ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి తనతో పారిశుధ్య కార్మికుడిగా మారి ట్రాక్టర్ నడుపుతూ.. ప్రతి ఇంటికీ వెళ్లి చెత్తను సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి నెరవేర్చాలని కోరారు. సమ్మె సమయంలో గ్రామ ప్రజలు మురికితో రోగాల భారిన పడే అవకాశం ఉందని, తన వంతు సాయం చేసే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని తెలిపారు. ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతోనే తము పారిశుధ్య కార్మికులుగా మారాల్సి వచ్చిందని అన్నరు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్న సర్పంచ్ ను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఉప సర్పంచ్ సలీమ్, 11 వార్డ్ మెంబర్ జ్యోతి నగేష్, లింగంపల్లి వెంకటయ్య, ఎంపిటిసి సదానందం, నరసింహ, రవి,జహంగీర్, కిషన్ , తదితరులు పాల్గొన్నారు

# అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు బాగా కురవాలి...

**అబ్దుల్లాపూర్మెట్, జూలై 24 శుభ తెలంగాణ :** అబ్దుల్లాపూర్మెట్టు గ్రామంలో బోనాల పండుగ సందర్భంగా ఆదివారం పోచమ్మ, పెద్దమ్మ, మైసమ్మ తల్లికి మహిళలు అమ్మ వార్లకు బోనాలు సమర్పించి, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జింక నరేష్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు బాగా కురవాలని, పాడి పంటలతో రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య బోనాల సంబరాలను ఘనంగా జరుపుకోవాలని అమ్మ వార్లను కోరుకున్నట్లు భక్తులు తెలిపారు.

# సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

- సరిపడా వైద్య సిబ్బందిని నియమించాలని బయ్యారం
- పి.హెచ్.సి ఎదుట ధర్నా



**శుభ తెలంగాణ :** మండల కేంద్రంలో పి. హెచ్.సి ఎదుట పి.వై.ఎల్ ఆధ్వర్యంలో ధర్నా, కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం వైద్య అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి పి.వై.ఎల్ బయ్యారం మండల అధ్యక్షుడు గుడెబోయిన రమేష్ అధ్యక్ష వహించగా పి.వై.ఎల్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గణేష్ పాల్గొని మాట్లాడుతూ.. బయ్యారం మండలంలో అనేక గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ సరి అయిన వైద్య సదుపాయం అందడం లేదు. మందుల కొరత, వైద్య సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కూడా ఉన్నది. వర్షాకాలంలో విష జ్వరాలు వచ్చే ప్రమాదాలు కూడా ఉన్నది. ప్రతి సంవత్సరం ఈ విధమైన సమస్యలే ఎదుర్కొంటున్నప్పటికీ అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉన్నది. వాతావరణ మార్పుల వల్ల కలిగే సీజనల్ వ్యాధులకు మందుల కొరత లేకుండా చూడాలని, అదేవిధంగా డాక్టర్స్ మరియు మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలని వాతావరణ మార్పుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు అయినటువంటి కలరా, టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వ్యాధులకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచాలని, అలాగే వ్యవసాయ పనులు ప్రారంభ దృష్ట్యా పాము, తేలుకాటు, లకు సరైన మందులు అందుబాటులో ఉంచి ,తగు డాక్టర్స్ ని సిబ్బందిని అప్రమత్తం చేయాలని కోరారు. లేనియెడల పి.వై.ఎల్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బయ్యారం మండల అధ్యక్ష కార్యదర్శులు గుడెబోయిన రమేష్, పడిగె సురేష్, మండల నాయకులు రాజు, శోభన్, వెంకటేష్ , షికేష్ పిడిఎస్యు జిల్లా నాయకులు, అజ్మీరా రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ఇబ్రహీంపట్నం ,జూలై 24 శుభ తెలంగాణ :**బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మంత్రివర్యులు కేటీఆర్ జన్మదిన సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటీ) కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ భవిష్యతు తెలంగాణరాష్ట్రముకు దిక్సూచి మంత్రి కేటీఆర్ అని అలాగే తెలంగాణ ఐటీ రంగంతో పాటు వివిధ రంగాలలో అభివృద్ధి దిశగా తీసుకెళుతున్న మంత్రి కేటీఆర్ రానున్న రోజులలో తెలంగాణలో ఉన్న యువతకు ఉపాధి కల్పించడంలో వారి ఆలోచనలు అమోఘం అని తెలిపారు. మంత్రి కేటీఆర్ ని ఆదర్శంగా తీసుకొని రానున్న రోజుల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉన్న యువతకి 30 వేల మందికి స్థానిక ప్రభుత్వ,ప్రైవేటు కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పెద్ద ఎత్తున ప్రణాళిక నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యాచారం మండల అధ్యక్షులు కర్నటి రమేష్ గౌడ్,ఇబ్రహీంపట్నం మండల్ అధ్యక్షులు చిలకల బుగ్గ రాములు,జిల్లా సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు బూడిద రామరెడ్డి,నియోజకవర్గ యువజన,అధ్యక్షులు జెర్కొని రాజు,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,డైరెక్టర్ శంకర్ నాయక్,మాజీ సర్పంచ్ కొంగర బీరప,ఉప సర్పంచ్ బూడిద నరసింహా రెడ్డి,యువజన అధ్యక్షులు నిమ్మల ప్రసాద్ గౌడ్,మున్సిపల్ బిఆర్ఎస్వీ అధ్యక్షులు మదుపు శివసాయి, యువజన నాయకులు ఎండీ కాజు, ఆలూరి శివ,కర్ణకర్, వీరేష్, ప్రేమ్,కొత్త గణేష్ గౌడ్ సురేష్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com